జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 3 - సంచిక: 242 | హైదరాబాద్ | 28 ఏప్రిల్ 2025 | సోమవారం | 4 పేజీలు

## జర్నలిజం వృత్తికే న్యాయం చేసిన నర్సింగ్ రావు




(నిజామాబాద్, ఇదీ సంగతి)

అన్ని వృతుల్లో కెల్లా జర్నలిజం వృత్తి ఉత్తమ మైనదని జర్నలిజం వృత్తికే న్యాయం చేసిన నర్సింగ్ రావు అనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర రాష్ట్రాల నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ అఫ్ యూత్ ఆర్గనైజషన్, దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చేర్మన్ ఉట్నూర్ సత్య గౌడు అన్నారు. సోమవారం 2024- 25 గాను రాష్ట్ర స్థాయి పౌర విభాగం (సీనియర్) ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్న బాల్కొండ జర్నలిస్ట్ బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు, మణెమ్మ మానే రావు ను సన్మానించి అభినంద నలు తెలిపారు. కోట ఆర్మూర్ లోని క్యాంపు కార్యలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో వి. సత్య గౌడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల జర్నలిస్టల సంక్షేమ సంగం ఆధ్వర్యంలో విజయవాడ లోని తుమ్ముల పల్లి కలాక్షేత్రం లో సీనియర్ జర్నలిస్ట్ అవార్డు పొందిన బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గంలో సీనియర్ జర్నలిస్ట్ బి. ఆర్. నర్దింగ్ రావు జర్నలిజంలో గొప్ప విలువలతో సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తూ, ప్రజల చేత ప్రశంసలు పొందుతూ భూ కబ్జా దారుల్లో గుబులు పుట్టిస్తూ వెనక అడుగు వేయకుండా జర్నలిజమ్ లో ముందుకు వెళ్తున్న నర్సింగ్ రావు ఇంకా భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని సత్య గౌడు ఆకాంక్షించారు. బాల్కొండ లో పుట్టిన నర్సింగ్ రావుకు పౌర జర్నలిస్ట్ (సీనియర్)గ పురస్కారం రావడం అభినంద నీయమని అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శి డాక్టర్ డీ. పవన్ కుమార్ అభిప్రాయ పడ్డారు.




# భూ భారతి చట్టంతో.. వివాదాలకు చెల్లుచీటీ

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

రైతు ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం రెంజల్, ఎడపల్లి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ, 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. ధరణిలో సాదా బైనామాల క్రమబద్దీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. దీంతో హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల వరకు పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్దీకరణకు ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు లభిస్తోందని, హైకోర్టు స్టే తొలగిన మీదట ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. కాగా, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. భూ వివాదాలు, ఆక్రమణలకు తావు లేకుండా భూ కమతాలకు ఆధార్ తరహాలోనే భూదార్ నెంబర్ ను కేటాయిస్తారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు.

## అంకాపూర్ వీడీసీ ఆగడాలు

- ఆవేదన వ్యక్తం చేసిన మహిళ




(నిజామాబాద్, ఇదీ సంగతి)

ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో కాఫీ తగాదాల విషయంలో అంకాపూర్ వీడీసీ జోక్యం చేసుకొని తమకు అన్యాయం చేస్తుందన్నారు వి డి సి సభ్యులు తమకు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ భవన్లో సాహితీ సోమవారం మీడియా సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడుతూ తన భర్త అంబటి శ్రీకాంత్ పై తమ్ముడు అంబటి శ్రీధర్ కత్తులతో రాడ్లతో బెదిరిస్తున్నారన్నారు ఆర్ సి విషయంలో వీడీసీ జోక్యం ఎందుకు చేసుకుంటుందన్నారు తమకు తెలియకుండా వీడీసీ సభ్యులతో కలిసి తమ్ముడైన శ్రీధర్ కుమ్మక్కై ఏడు ఎకరాలు తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు తమ కు వచ్చే వాటను తమకు ఇవ్వాలని తెలిపారు లేని పక్షంలో వీడిసి సభ్యుల పేరుమీద ఆత్మహత్య చేసుకుంటానని తెలిపారు.

## ప్రజావాణికి 114 ఫిర్యాదులు





(నిజామాబాద్, ఇదీ సంగతి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.